క్లుప్తంగా

మద్యం, పీడీఎస్ బియ్యం పట్టివేత

వలిగొండ : అనుమతులు లేకుండా ఆటోలో తరలిస్తున్న మద్యంతో పాటు వలిగొండకు చెందిన నువ్వుల శ్రీను ఇంట్లో నిల్వ ఉంచిన 5క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని శుక్రవారం భువనగిరి ఎస్ఓటీ పోలీసులు పట్టుకున్నారు. వాటిని స్థానిక పోలీసులకు అప్పగించగా కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహేందర్ తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెన్షన్

భువనగిరిటౌన్ : పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు చేస్తున్న నాయకుడు గోనూరి గోపిని కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ఆ పార్టీ భువనగిరి పట్టణ శాఖ అధ్యక్షుడు కూర వెంకటేశం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే కొన్ని సార్లు మందలింపు చర్యలు చేపట్టినా ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

రాజాపేట : మండలంలోని రేణికుంట గ్రామానికి చెందిన పలువురు నాయకులు శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ వైస్ ఎంపీపీ రాంగాళ్ల కృష్ణ, సీపీఐ గ్రామశాఖ అధ్యక్షుడు బొద్దుల ఆదినారాయణ, మాజీ వార్డు సభ్యుడు గుఱ్ఱం నర్సయ్య, నాయకులు బొడ్డు ఇసాక్ తదితరులు పార్టీలో చేరగా ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో కొక్కొండ సిద్దులు, బొద్దుల స్వామి, రావుల హరిబాబు, మల్లేశం, భాస్కర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి మాజీ ఎంపీపీ

గుండాల : గుండాల మండల మాజీ ఎంపీపీ సంగి వేణుగోపాల్ యాదవ్ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి శనివారం వెల్మజాల గ్రామ శాఖ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో సంగి భాస్కర్, నర్సింహారెడ్డి, పంగ రాములు,శ్రీనివాస్ పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌తో సహా పలువురు..

మోత్కూరు : మోత్కూరు మండలంలోని పొడిచేడు గ్రామ మాజీ సర్పంచ్ పేలపూడి మధు, మాజీ ఉప సర్పంచ్ కప్పె వెంకటేషం, సింగిల్ విండో డైరెక్టర్ జిట్టా లక్ష్మయ్యతో పాటు సుమారు 30 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ ఆధ్వర్యంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ సమక్షంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో వంగాల సత్యనారాయణ, సత్యనారాయణ పాల్గొన్నారు.

తాజామాజీ సర్పంచ్‌లు..

రామన్నపేట : లక్ష్మాపురం తాజామాజీ సర్పంచ్ ఉప్పు ప్రకాష్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో నార్కట్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో, సిరిపురం తాజా మాజీసర్పంచ్ అప్పం లక్ష్మీనర్సు మండలకాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి సమక్షంలో సిరిపురంలో తమ అనుచరులతో కలిసి శుక్రవారం వేర్వేరుగా కాంగ్రెస్‌పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో దోర్నాల శ్రీరాములు, పోలెపాక కృష్ణ, ఆవనగంటి సైదులు తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో పున్న జగన్మోహన్, బత్తుల కృష్ణగౌడ్, అప్పం రామేశ్వరం, సిరిగిరెడ్డి నర్సిరెడ్డి, జగదీష్,పాల్గొన్నారు.

టోల్‌ప్లాజా వద్ద వైద్యశిబిరం

చౌటుప్పల్ : మండల పరిధిలోని పంతంగిలోని జీఎంఆర్ టోల్‌ప్లాజా వద్ద శుక్రవారం జీఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డ్రైవర్లకు బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి అవసరమైనవారికి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సురేష్, సంతోష్‌కుమార్, భానుప్రసాద్, రామకృష్ణ, లాలయ్య, నరేష్ పాల్గొన్నారు.

'బూర'ను గెలిపించాలి

చౌటుప్పల్ : మాదిగలంతా కలిసి భువనగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్‌ను గెలిపించాలని ఎమ్మార్పీఎస్ భువనగిరి పార్లమెంట్ ఇంచార్జి కందుకూరు సోమన్న తెలిపారు. జాతి ప్రయోజనాల కోసం మాదిగ బిడ్డలంతా బీజేపీకి అండగా ఉండాలన్నారు. మండల పరిధిలోని పంతంగి గ్రామంలో శుక్రవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు బోయ ఇందిరసంజీవ, ఎంఆర్‌పీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి బోయ లింగస్వామి, నాయకులు బొడ్డు శ్రావణ్‌కుమార్, గుండేపురం మహేష్, శ్రీకాంత్, పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలి

యాదగిరిగుట్ట రూరల్: గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలని కేసరి యూత్ అధ్యక్షుడు రేగు బాల్‌నర్సయ్య అన్నారు. మండలంలోని వంగపల్లి గ్రామంలో జిల్లా యువజన క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో వేసవి కాలం బాల్ బ్యాడ్మింటన్ శిక్షణ శిబిరంలో క్రీడాకారులకు పండ్లు అందజేశారు. కార్యక్రమంలో పంపరి నరసింహారావు పాల్గొన్నారు.

బీసీలకు ద్రోహం చేస్తే సమాజం క్షమించదు

చౌటుప్పల్ : బీసీలకు ద్రోహం చేస్తే సమాజం క్షమించదని బీసీ కుల సంఘాల రాష్ట్ర కన్వీనర్ బోళ్ల కరుణాకర్, బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు సంగెం సూర్యారావు, బీసీ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు దుర్గయ్యగౌడ్ అన్నారు. పట్టణ కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కులాలుగా వేరుగా ఉన్నా జాతిగా మాత్రం ఒక్కటిగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశంలో నాయకులు శ్రీనివాస్, కె.నాగేశ్వర్‌రావు, రాజముదిరాజ్, శివ, మల్లేష్ పాల్గొన్నారు.

హైవేపై వాహనాల రద్దీ





చౌటుప్పల్ : హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై శుక్రవారం రాత్రి రద్దీ నెలకొంది. సాయంత్రం వరకు సాధారణంగానే ఉన్న ఈ రద్దీ రాత్రి 7గంటల నుంచి పెరిగింది. శని,ఆదివారాలు సెలవులు, సోమవారం పార్లమెంట్ ఎన్నికలు ఉండడంతో నగరవాసులు సొంతూళ్లకు పయనమయ్యారు.

కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం

- భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి



వలిగొండ : అరూర్‌లో నిర్వహించిన ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి



పోచంపల్లి : కాంగ్రెస్‌లో చేరుతున్న యువకులకు కండువా కప్పుతున్న వెంకటేశం



మోటకొండూరు : అమ్మనబోలులో ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు



చౌటుప్పల్ : ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న నాయకులు

వలిగొండ : కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే పేదలకు మేలు జరుగతుందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. భువనగిరి ఆ పార్టీ అభ్యర్థి చామలకిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ శుక్రవారం వలిగొండతో పాటు మండలంలోని వెల్వర్తి, అరూర్, ప్రొద్దటూరు గ్రామాల్లో ఇంటింటీ ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి ఎంతో కృషిచేస్తుందని తెలిపారు. భువనగిరి ఎంపీగా కిరణ్ కుమార్‌రెడ్డిని ఆదరించాలని కోరారు. అనంతరం వివిధ పార్టీకు చెందిన పలువురు ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ ఆధ్వర్యంలో ముద్రించిన అవినీతి ఊబిలో కూరుకుపోయిన కేంద్ర ప్రభుత్వం అనే పుస్తకాన్ని స్థానిక ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాశం సత్తిరెడ్డి, వాకిటి అనంతరెడ్డి, లక్ష్మారెడ్డి, బాల నర్సింహ, గూడూరు శివశాంత్రెడ్డి, తుమ్మల యుగందర్ రెడ్డ్, బోళ్ల శ్రీనివాస్ ,నోముల మల్లేష్,బతిని సహదేవ, సోలిపురం సాగర్ రెడ్డి, కంకల కిష్టయ్య, ఎమ్మె లింగ స్వామి పాల్గొన్నారు,

గిరిజనుల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

భువనగిరి రూరల్ : గిరిజనుల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యపడుతుందని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ అన్నారు. మండలంలోని రెడ్డినాయక్ తండా, మీటితండా, పచ్చర్లబోడు తండా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు వల్లందాస్ ఆదినారాయణ, సైరెడ్డి మోహన్‌రెడ్డి, లచ్చిరాం నాయక్, బానోతు నర్సింహ, దరావత్ పాండు, ంపాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే రాష్ట్రం అభివృద్ధి

తుర్కపల్లి: కాంగ్రెస్ పాలనలోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ధానవత్ భాస్కర్‌నాయక్, ఎంపీటీసీ సభ్యులు మోహన్ బాబునాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని పెద్దతండ, సుక్యతండాలో ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో రాములు నాయక్, శ్రీనివాస్ నాయక్, మంగు, కపుర పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలి

మోటకొండూర్: ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఝిల్లంల సంజీవరెడ్డి కోరారు. శుక్రవారం మండలంలోని అమ్మనబోలు గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో శీల బాలకృష్ణ, చాడ శశిధర్‌రెడ్డి, బీస నరహరి, శిగ స్వామి, విఠల్‌రెడ్డి ఉన్నారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

భూదాన్‌పోచంపల్లి : పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం అన్నారు. శుక్రవారం మండలంలోని దంతూర్ గ్రామంలో పలువురు బీఆర్ఎస్ పార్టీకి చెందిన యువకులు కాంగ్రెస్‌పార్టీలో చేరగా, వీరికి పార్టీ కండువాలను కప్పి సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పాక మల్లేశ్, కళ్లెం రాఘవరెడ్డి, సామ మధుసూధన్ రెడ్డి, సామ మోహన్‌రెడ్డి, మన్నె వెంకట్‌రెడ్డి, గోరంటి శ్రీనివాస్‌రెడ్డి, అంబరీష్‌రెడ్డి, దోటి కుమార్, భూపాల్‌రెడ్డి, తోట శ్రీనివాస్, బోదాసు శ్రీను, గోరుకంటి రవీందర్, సిద్దగోని సైదులు ఉన్నారు.

గుండాల : కాంగ్రెస్, సీపీఐ బలపరిచిన భువనగిరి పార్లమెంటు అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ శుక్రవారం మండలంలోని బ్రాహ్మణపల్లి, సుద్దాల, అనంతారం, కొమ్మాయిపల్లి, లక్ష్మి తండాలలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో అనంతుల రామచంద్రయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు కె.హరిశ్చంద్ర, సత్యనారాయణచారి, స్వామి పాల్గొన్నారు.

ఎంపీ అభ్యర్థిని గెలిపించుకోవాలి

చౌటుప్పల్ : భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండల పరిధిలోని ఎస్.లింగోటం, తాళ్లసింగారం గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు శుక్రవారం ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరినవారిలో గుత్తా శ్రీధర్‌రెడ్డి, ఢిల్లీ జనార్దన్‌రెడ్డి, కేశెట్టి కృష్ణ, బాతరాజు వెంకటేశ్, పంతంగి భిక్షమాచారి ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, సింగిల్‌విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్యగౌడ్ పాల్గొన్నారు.

ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించండి

బీబీనగర్: పార్లమెంట్ ఎన్నికల్లో చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించి ఈప్రాంత ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించాలని ఆయన సతీమణి డింపుల్‌రెడ్డి కోరారు, మండల కేంద్రంలోని ఆమె శుక్రవారం కుంబం కీర్తిరెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు, కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రామాంజనేయులుగౌడ్, పింగళిరెడ్డి, శ్యామ్‌గౌడ్, నరేంధర్‌రెడ్డి, శ్రీనివాస్, పెంటయ్య, లక్ష్మయ్య, వెంకటేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

మోదీ పాలనలో అదానీ,అంబానీలకే మేలు



రామన్నపేట : మునిపంపుల రోడ్‌షోలో మాట్లాడుతున్న సాయిబాబా



మోత్కూరులో రోడ్ షో నిర్వహిస్తున్న నాయకులు



ఆత్మకూరు(ఎం) : పల్లెర్లలో నిర్వహించిన రోడ్ షోలో మాట్లాడుతున్న జహంగీర్

- సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు

రామన్నపేట : మోదీ పదేళ్లపాలనలో అదానీ అంబానీలాంటి కార్పొరేట్ పెద్దలకే మేలు జరిగిందని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు, నాయకుడు సాయిబాబా ఆరోపించారు. గురువారం రాత్రి సీపీఎం ఎంపీ అభ్యర్థి ఎండీ జహంగీర్ స్వగ్రామం మునిపంపులలో జరిగిన రోడ్‌షోలో వారు పాల్గొని మాట్లాడారు. మోదీ పదేళ్ల పాలన రైతులు శ్రామికులు, కూలీలు దళితులకు శాపంగా మారిందన్నారు. ప్రజల మనిషి ,నిజాయితీపరుడైన జహంగీర్‌ను గెలిపించుకోవలసిన గురుతరమైన బాధ్యత ప్రజలపై ఉందని చెప్పారు. మహిళలు స్వచ్ఛందంగా కదిలివచ్చి బోనాలు, కోలాటాలు, మంగళహారతులతో సీపీఎం ఎంపీ అభ్యర్థి జహంగీర్‌కు స్వాగతం పలికారు. కార్యక్రమంలో మేక అశోక్‌రెడ్డి, వేముల ఆనంద్, బొడ్డుపల్లి వెంకటేశం, తొల్పునూరి శ్రీనివాస్, జంపాల అండాలు, తాళ్లపల్లి జితేందర్, బూడిద భిక్షం , తొల్పునూరి చంద్రశేఖర్, రమేష్ పాల్గొన్నారు.

గోదావరి జలాలతో సస్యశ్యామలం

ఆత్మకూరు(ఎం): ఎన్నికల్లో తనను గెలిపిస్తే ఆత్మకూరు(ఎం), మోత్కూరు, మోటకొండూరు, అడ్డగూడూరు ప్రాంతాలను గోదావరి జలాలతో సస్యశ్యామలం చేస్తానని సీపీఎం ఎంపీ అభ్యర్థి ఎండి జహంగీర్ అన్నారు. శుక్రవారం మండలంలోని పల్లెర్ల, కూరెల్లలో రోడ్‌షో నిర్వహించి మాట్లాడారు. ఈ ప్రాంత ప్రజలు మూసీ జలాలతో ఆగమాగం అవుతున్నాయని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు సాగర్, ఈశ్వర్‌రావు, కిషోర్, కల్లూరి మల్లేశం , వేముల ఆనంద్, అనగంటి వెంకటేష్, వేముల భిక్షం, రచ్చ గోవర్దన్, నాయకులు స్వామి, రామిరెడ్డి, యాదిరెడ్డి, కృష్ణారెడ్డి, బాషబోయిన రాములు, బుగ్గయ్య పాల్గొన్నారు.

సమస్యలపై అవగాహన ఉందా?

మోత్కూరు : భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ సమస్యలపై అవగాహన ఉందా...? అని తన తోటి అభ్యర్థులను సీపీఎం ఎంపీ అభ్యర్థి ఎం.డి.జహంగీర్ ప్రశ్నించారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో రోడ్డు షో నిర్వహించి మాట్లాడారు. తనపై పోటీలో ఉన్న అభ్యర్థులు డబ్బు, మద్యం, కులం వాడకుండా మీరు గెలవగలిగే దమ్ముందా అని ప్రశ్నించారు. ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. పోరాడే వారికే పదవి అనే ఆయుధం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయకులు బొల్లు యాదగిరి, మండల కార్యదర్శులు గుండు వెంకటనర్సు, మద్దెపురం రాజు, వేముల భిక్షం, వనం శాంతికుమార్, మరాచకొండ రాములమ్మ, వేముల ఆనంద్, కూరెళ్ల నర్సింహ్మ, కస్తూరి సావిత్రి పాల్గొన్నారు.

సీపీఎం అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం

వలిగొండ : ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో సీపీఎం భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు నారి ఐలయ్య అన్నారు. సోమవారం మండలకేంద్రంతో మండలంలోని వెంకటాపురం, వేములకొండ, ఆరూర్ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాటూరు బాలరాజు, మద్దెల రాజయ్య, సిర్పంగి స్వామి పాల్గొన్నారు.

మతోన్మాద బీజేపీని ఓడించండి

భువనగిరిటౌన్ : ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని ఓడించాలని సీపీఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ కోరారు. సీపీఎం అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ శుక్రవారం భువనగిరి పట్టణంలోని విద్యానగర్, కిసాన్‌నగర్‌లో ఇంటింటి ప్రచార నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ ఆశాలత, వనం రాజు, బందేల ఎల్లయ్య, చింతల శివ, లక్ష్మయ్య, కాసు మాధవి ,కల్లూరి నాగమణి, నరేష్ మారన్న పాల్గొన్నారు.

మానసిక ఆరోగ్య సమస్యలపై అవగాహన ఉండాలి



మాట్లాడుతున్న డీఎంహెచ్ఓ డాక్టర్ పాపారావు

భువనగిరి : మానసిక ఆరోగ్య సమస్యలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని డీఎంహెచ్ఓ పాపారావు పేర్కొన్నారు. శుక్రవారం భువనగిరి లోని పశుసంవర్ధఖ శాఖ జిల్లా కార్యాలయంలో మెడికల్ ఆఫీసర్లు, ఎంఎల్‌హెచ్‌పీలకు సీపీహెచ్‌సీ ఎక్స్‌టెండెడ్ ప్యాకేజీ ట్రైనింగ్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానసిక ఆరోగ్య సమస్యలతో పాటు కంటి, చెవి, ముక్కు సంబంధిత సమస్యలపై కూడా అవగాహన కలిగి ఉండాలన్నారు. మానసిక ఆరోగ్య సమస్యలు తలెత్తిన వ్యక్తులు ఆందోళన చెందవద్దని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం పరిస్థితుల్లో వృద్ధులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రీతిస్వరూప్, శ్రీవాణి, హైమావతి, కాటంరాజు, స్వప్న, ప్రోగ్రాం ఆఫీసర్ రామకృష్ణ, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ యశోద, శిల్పిని, డీఐఓ వంశీ, సుమన్‌కళ్యాణ్ పాల్గొన్నారు.

స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి



భువనగిరి: ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

భువనగిరి క్రైం, అడ్డగూడూరు, వలిగొండ : వలిగొండ, అడ్డగూడూరు : లోక్ సభ ఎన్నికల్లో ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని భువనగిరి ఏసీపీ రవికిరణ్‌రెడ్డి కోరారు. ఈ మేరకు కేంద్ర బలగాలతో స్థానిక పోలీసులు భువనగిరి, అడ్డగూడూరు, వలిగొండలో కవాతు నిర్వహించారు. భువనగిరిలో ఏసీపీ మాట్లాడారు. ఏవైనా సమస్యలు ఉన్నా, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పరిస్థితి నెలకొన్నా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.ఆయా కార్యక్రమాల్లో రూరల్ సీఐ ప్రభాకర్ రెడ్డి, ఎస్సైలు సంతోష్ కుమార్, శివ నాగ ప్రసాద్‌తో పాటు ఆయా మండలాల ఎస్ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యాదాద్రిలో రామానుజుల తిరునక్షత్ర వేడుక ప్రారంభం

యాదగిరిగుట్ట: యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయంలో శుక్రవారం జగదాచార్యులైన భగవద్రామానుజుల తిరునక్షత్రం వేడుకలు ఆగమశాస్త్రానుసారంగా ప్రారంభించారు. మొదటగా తొళక్కం జరిపించారు. ఈ వేడుకలు ఈ నెల 12వ తేదీ వరకు జరుగుతుందని ఆలయ అధికారులు వెల్లడించారు. ఈ వేడుక ప్రధాన అర్చకులు, ఉప ప్రధాన అర్చకులు ఆధ్వర్యంలో జరుగగా, దేవస్థాన అర్చక బృందం పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన

భువనగిరి రూరల్ : స్వీప్ కార్యక్రమాల్లో భాగంగా భువనగిరి మండలంలోని తుక్కాపురం, గౌస్‌నగర్ గ్రామాల్లో ఉపాధిహామీ పనులు జరిగే ప్రదేశాలకు వెళ్లి కూలీలకు ఓటు హక్కు ప్రాధాన్యంపై డీఆర్‌డీఓ ఎంఏ కృష్ణన్ అవగాహన కల్పించారు. ప్రజాస్వామ్య విలువల్లో ఓటు హక్కు ప్రధాన భూమిక పోషిస్తుందని, మే 13న జరిగే లోక్‌సభ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు.కార్యక్రమంలో ఏపీఓ బాలస్వామి, టెక్నికల్ అసిస్టెంట్ చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శులు రాజు, శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ వేణు, లక్ష్మి, ఉపాధిహామీ కార్మికులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు నిప్పంటుకుని కారు దగ్ధం

బీబీనగర్ : ఓ ఇంటి పక్కనే ఉన్న వ్యవసాయ బావి వద్ద గడ్డి తగలబెట్టేందుకు నిప్పుపెట్టడంతో పక్కనే పార్క్ చేసి ఉన్న కారుకు మంటలు అంటుకుని దగ్ధమైంది. మండలంలోని అన్నంపట్ల గ్రామానికి చెందిన కందాడి శ్రీనివాస్‌రెడ్డి తన ఇంటి వద్ద ఉన్న చెట్టు కింద కారు పార్క్ చేసి ఉంచాడు. కాగా పక్కనే గల తన పొలంలో వరికొయ్యలకు నిప్పు పెట్టడంతో ఆ మంటలు కారు వరకు వ్యాపించి చెలరేగాయి. స్థానికులు అప్రమత్తమయ్యేలోపు కారు దగ్ధమైనట్లు బాధితుడు తెలిపారు.

బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



సంస్థాన్ నారాయణపురం : రోడ్‌షోలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్

భువనగిరి రూరల్ : రైతుల అభివృద్ధే బీఆర్ఎస్ లక్ష్యమని ఆ పార్టీ మండల అధ్యక్షుడు జనగాం పాండు అన్నారు. మండలంలోని బండసోమారం, చందుపట్ల గ్రామాల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్ గెలుపునకు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో మాజీ చైర్మన్ బల్గూరి మధుసూదన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ చిన్నం పాండు, బొక్క కొండల్‌రెడ్డి పాల్గొన్నారు.

భువనగిరిలో ఏం అభివృద్ధి చేశారు

సంస్థాన్ నారాయణపురం: భువనగిరి ఎంపీలుగా పనిచేసిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, బూర నర్సయ్యగౌడ్, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఈ ప్రాంతంలో ఏం అభివృద్ధి చేశారని బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ ప్రశించారు. సంస్థాన్ నారాయణపురంలో శుక్రవారం రాత్రి రోడ్ షో నిర్వహించి, అనంతరం చౌరస్తాలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, పాల్వాయి స్రవంతి, నర్రి నర్సింహ ఉన్నారు.

రామన్నపేట : బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు శుక్రవారం మండల వ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు పోచబోయిన మల్లేశం, ఎడ్ల మహేందర్‌రెడ్డి, బొక్క మాధవరెడ్డి, గోరిగె నర్సింహ, వేమవరం సుధీర్‌బాబు, గాదె పారిజాత, దోమల సతీష్, బండెల రాములు, సాల్వేరు అశోక్, పాల్గొన్నారు.

బొమ్మలరామారం : భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను గెలిపించాలని ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి ప్రజలను కోరారు. మండలంలోని ప్యారారం గ్రామంలో శుక్రవారం క్యామ మల్లేష్ గెలుపునకు ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శోభ చంద్రమౌళి, కుషంగల సత్యనారయణ, పోలగోని వెంకటేష్ గౌడ్,జూపల్లి భరత్, పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

రాజాపేట : భువనగిరి పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశంను గెలిపించాలని కోరుతూ శుక్రవారం మండలంలోని జాల, రాజాపేట, సింగారం, పారుపల్లి, రఘునాథపురం, రేణికుంట, దూదివెంకటాపురంలో ప్రచారం చేశారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని పదో వార్డులో శుక్రవారం బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు గునిగంటి మల్లేశ్‌గౌడ్, చేరాల చిన్ననర్సింహ, తంగెళ్ల దశరథ, కొయ్యడ అరుణ్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో శుక్రవారం ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి,మాజీ సర్పంచ్ ఎం.దయాకరాచారి, ఊడుగు మల్లేష్, పాల్గొన్నారు.

క్యామ మల్లేష్‌ను గెలిపించాలి

వలిగొండ : భువనగిరి బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పలుసం రామేశ్, ప్రభాకర్, దేగల పాండరి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

బూర నర్సయ్యగౌడ్‌కు అండగా నిలవాలి

- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ తాటికొండ విక్రం గౌడ్



చౌటుప్పల్ మండలం పెద్దకొండూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు



భువనగిరిలో ఓటర్లను అభ్యర్థిస్తున్న బీజేపీ నాయకులు



రామన్నపేటలో ..



నెమిలలో ప్రచారంచేస్తున్న నాయకులు

చౌటుప్పల్ : భువనగిరి పార్లమెంట్ పరిధిలోని బీసీల్లారా రాజకీయాలకతీతంగా బూర నర్సయ్యగౌడ్‌కు అండగా నిలవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ తాటికొండ విక్రంగౌడ్ పిలుపునిచ్చారు. పట్టణ కేంద్రంలో శుక్రవారం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గం అధ్యక్షుడు వీరమళ్ల కార్తీక్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాయకులు ఈడిగ శ్రీనివాస్, సంతోష్‌చారి, మేరు భాస్కర్, ఇంద్రమ్, అర్జున్, సతీష్, మహేష్ పాల్గొన్నారు.

బీజేపీతోనే దేశ సమగ్రాభివృద్ధి సాధ్యం

బీజేపీతోనే దేశ సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని మండల పరిధిలోని పెద్దకొండూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ కాయితి రమేష్‌గౌడ్, బీజేవైఎం మండల మాజీ అధ్యక్షుడు దూర్క కృష్ణ అన్నారు. బీజేపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్యగౌడ్‌ను గెలిపించాలని కోరుతూ శుక్రవారం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మోర నాగేష్, యాస అశోక్‌రెడ్డి, ఏషబోయిన కృష్ణ, కాయితి యాదయ్య, గూడూరు భూపాల్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్ పెంటయ్య పాల్గొన్నారు.

బూర నర్సయ్యగౌడ్‌ను గెలిపించాలి

భువనగిరి : బీజేపీ భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌ను గెలిపించాలని కోరుతూ శుక్రవారం 13వ వార్డు పరిధిలో కౌన్సిలర్ జనగాం కవితనర్సింహాచారి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు రత్నపురం బలరాం, మాణిక్యంరెడ్డి, బోయిని నర్సింహ, మధు, మంద నరేష్, నీలం శరత్, క్రాంతికుమార్, గణేష్ ఉన్నారు.

ఇంటింటి ప్రచారం

రామన్నపేట : బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌ను గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు మండలకేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మోదీ పథకాలను ఓటర్లకు వివరించారు. కార్యక్రమంలో అసెంబ్లీ కోకన్వీనర్ మదూరి ప్రభాకర్‌రావు, తాటిపాముల శివకృష్ణ, కన్నెకంటి వెంకటేశ్వరాచారి, పల్లపు దుర్గయ్య, జంగిలి సత్యనారాయణ, మిర్యాల రాజ్‌కుమార్, కొమ్ము యాదయ్య, గురుకు జ్యోతిసైదులు, సింగం లింగయ్య, కట్కూరి భిక్షపతి,పాల్గొన్నారు.

అడ్డగూడూరు : దేశాభివృద్ధిమోదీతోనే సాధ్యమని ఆ పార్టీ అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ కురాకుల వెంకటేశ్వరరావు అన్నారు. మండల పరిధిలోని కోటమర్తి గ్రామంలో బీజేపీ కార్నర్ మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ననుబోతు సైదులు, సోమిరెడ్డి నర్సిరెడ్డి పాల్గొన్నారు.

తుర్కపల్లి: యాదాద్రిభువనగిరి జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌ను గెలిపించాలని ఆ పార్టీంట మండల అధ్యక్షుడు బానోత్ చత్రునాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కొక్కొండ లక్ష్మీ నారాయణ, ఆకుల సైదులు, పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని జూలూరు గ్రామంలో బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్‌ను గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పల్లెకాడి బస్వయ్య, గుండ్ల రాజుయాదవ్, చింతల రామకృష్ణ, బాల్‌నర్సింహ పాల్గొన్నారు.

బీజేపీతోనే అభివృద్ధి

రాజాపేట : బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి అశోక్ గౌడ్, మండల అధ్యక్షుడు దాచపల్లి రాజుఅన్నారు. శుక్రవారం మండలంలోని నెమిల, దూదివెంకటాపురం, రాజాపేట, రఘునాథపురం, చల్లూరు తదితర గ్రామాల్లో భువనగిరి పార్లమెంటు బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్‌ను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.కార్యక్రమంలో గవ్వల సిద్దేశ్వర్, మాయకోటి రాజు, చల్మలపల్లి లక్ష్మణ్, కోయ మధు, వినోద్, వేణు పాల్గొన్నారు.